సిద్దిపేట సంగారెడ్డి మెదక్
ఆదివారం 01-3-2026 పేజీలు : 08



మెదక్ ప్రతినిధి ( ప్రజాజ్యోతి) :

కాంగ్రెస్ పార్టీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడి అక్రమ కేసులు పెడితే భయపడేది లేదని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి హెచ్చరించారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన చివరికి న్యాయస్థానంలో న్యాయమే గెలిచింది అని అన్నారు. మెదక్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల పైపై అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేయిస్తున్నారని మండిపడ్డారు. ప్రజల మద్దతు బిఆర్ఎస్ పార్టీకి ఉందని రాజకీయంగా ఎదుర్కోలేకనే పోలీసులను అడ్డము పెట్టుకొని ఇలాంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడి అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. మల్లికార్జున గౌడ్ ని రాజకీయంగా ఎదుర్కోలేకనే ఇలాంటివి కక్ష సాధింపు చర్యలకు పూనుకొని ఎన్నో కొత్త కేసులు పెట్టి శనివారం ఉదయం వాళ్ళ ఇంటికి వెళ్లి వాళ్ళ అమ్మను, భార్యను పిల్లలను పోలీసులు భయభ్రాంతులకు గురిచేసి మల్లికార్జున గౌడ్ ను అక్రమంగా అరెస్టు చేసి మెదక్ రూరల్ పోలీసు స్టేషన్ కు

మిగతా 7లో...

# మాజీ మున్సిపల్ చైర్మెన్ మల్లిఖార్జున్ గౌడ్

# అరెస్టు అప్రజాస్వామికం

- కాంగ్రెస్ ప్రభుత్వానికి జిల్లా పోలీస్ యంత్రాంగం కీలు బొమ్మగా మారింది
- రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగా బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు
- భర్తను రిమాండ్ తరలిస్తుంటే భార్య పై అసభ్యకరంగా ప్రవర్తించిన మెదక్ పట్టణ సిఐ పై

జ్యూడిషయల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కు ఫిర్యాదు చేసాం

- కాంగ్రెస్ కార్యాలయాలుగా మారిన పోలీస్ స్టేషన్లు -మాజీ డిప్యూటీ స్పీకర్,యం. పద్మదేవేందర్ రెడ్డి



## “ప్రమాదాలు విధి కాదు

# నిర్లక్ష్యపు నేరం”..



- నిర్లక్ష్యానికి చెక్ - ప్రాణ రక్షణకు పోలీసుల పిలుపు
- డ్రైవర్ల నిర్లక్ష్యమే ప్రమాదాలకు ప్రధాన కారణం -హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి
- ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- మైనర్లు డ్రైవింగ్ చేస్తే తల్లిదండ్రులపై కేసులు తప్పవు- డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు
- ప్రమాద బాధితులకు సహాయం చేస్తే 25,000 నగదు ప్రోత్సాహకం

మిగతా 6లో...



## హోరాహోరీగా బగ్గీల వేగం..

# ఇంజనీరింగ్ నైపుణ్యం

నర్సాపూర్ (ప్రజాజ్యోతి):

నర్సాపూర్ సమిపెంలోని బి.వి. రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వేదికగా జరుగుతున్న ‘మెకానికల్ బాజా సే ఇండియా 2026’ పోటీలు మూడవ రోజు ఉత్కంఠభరితంగా సాగాయి. విద్యార్థులు తాము రూపొందించిన బగ్గీలతో అద్భుతమైన ఇంజనీరింగ్ నైపుణ్యాలను ప్రదర్శించారు. శనివారం వాహనాల భద్రతా ప్రమాణాలను

మిగతా 3లో...

# తూప్రాన్‌లో గంజాయి పట్టివేత.. ఒకరి అరెస్టు

- 208గ్రా గంజాయి స్వాధీనం- మరొకరిపై కేసు నమోదు

8 లో..



# ప్రాథమిక పాఠశాల నందికందిలో విద్యార్థులే ఉపాధ్యాయులైన వేల

## మండల విద్యాధికారి, ఎన్ శంకర్



**సదాశివపేట ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి:**
మండలములోని నందికంది ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏం బసవయ్య అధ్యక్షతనలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి ఎన్.శంకర్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడినారు. కష్టపడి ఇష్టపడి చదివినప్పుడే మంచి మార్కు లు వస్తాయని తెలిపారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండి కష్టపడి చదివి పాఠశాలకు. తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. స్వయం పరిపాలన దినోత్సవంలో డీఈవో గా బి.భరత్,ఎంఈఓ గా యశస్విని,కాంప్లెక్స్ హెచ్ఎం గా అబ్దుల్లా, హెచ్.ఎం గా వికాస్,ఓఎస్ గా వై.భరత్ మిగతా కొందరు విద్యార్థులు టీచర్స్ గు వ్యవహరించారని తెలిపారు.అనంతరం ముగింపు కార్యక్రమం పాఠశాల హెచ్.ఎం. బసవయ్య అధ్యక్షతన జరిగిందని, ఈ కార్యక్రమంలో పాఠశాల ఏఏపిసి ఛైర్పర్సన్ వి.హంసమ్మ, ఉపాధ్యాయులు నారాయణ,వెంకటేశ్వర్, సుదర్శనం,సిఆర్పిలు రాజేశ్వర్, ఝాన్సీరాణి మరియు విద్యార్థులు పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# శాంతినికేతన్ పాఠశాలలో సైన్స్ దినోత్సవ వేడుకలు

## ప్రధానోపాధ్యాయురాలు మాలి పటేల్ అరవింద శ్రీ



**సదాశివపేట ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి:**
పట్టణంలో ఫిబ్రవరి 28వ తేదీ జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శాంతినికేతన్ విద్యాలయం ఉన్నత పాఠశాలలో శనివారం సైన్స్ దినోత్సవ వేడుకలను. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి మాలిపటేల్ అరవిందశ్రీ ఆధ్వర్యంలో నిర్వహించారు సందర్భంగా ఆమెమాట్లాడుతూ ప్రస్తుత కాలంలో ప్రతి రంగం కూడా సైన్స్ పై ఆధారపడి జీవనం సాగిస్తుందని. ఇలాంటి సందర్భంలో ప్రతి విద్యార్థి కూడా సైన్స్ యందు మక్కువ పెట్టి శాస్త్రజ్ఞులే కావాలని లేదు ,సామాన్య జ్ఞానం కూడా సంపాదించాలి అన్నప్పుడు సైన్స్ పై ప్రతి విద్యార్థికి మక్కువ పెంచాలి అని అన్నారు. ఎందరో సైంటిస్టుల త్యాగం ఈరోజు జాతీయ భద్రతా విషయాల్లో కానివ్వండి ,ఆరోగ్య విషయాల్లో కానివ్వండి అనేక కొత్త పద్ధతుల ద్వారా లబ్ధి పొందుతున్నా మనీ. మనం కూడా వారిలా మంచి సైన్స్ పరిజ్ఞానాన్ని సంపాదించి దేశ అభ్యుదయానికి కృషి చేయాలని అన్నారు . అనంతరంవిద్యార్థులు తయారుచేసిన నమూనాలను పరికారులను ప్రయోగాలను పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అందరూ కూడా ప్రత్యేకంగా తిలకించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అసలేమైంది ...తనీష్కు

## ఇంటి నుండి వెళ్లి సంద్రుకుంటలో తేలిన తనీష్

## కేసు నమోదు చేసిన ఎస్సై



**కొల్చారం (ప్రజాజ్యోతి) పిబ్రవరి 28 :**
అల్లారు ముద్దుగా ప్రతి రోజు కనుల ముందు నదియాడిన కొడుకు అదృష్యమై తెల్ల వారు జామున శివారులోని కుంటలో శవమై తెలగా ఆ తల్లీ తండ్రుల రోదనలు మిన్నంటాయి. అసలేమైందో కొడుకు తనీష్ కు అంతుచ్చిక్క లేదు. మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సార వెంకటేశంకు ఇద్దరు కుమారులు చిన్న కొడుకు అగు తనీష్ వయ స్సు (4) శుక్రవారం నాడు మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఇంట్లో నుండి ఆటలు ఆడుకోవడానికి అని బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. తనీష్ గురించి ఫిర్యాదు చేశారు. తన కుటుంబ సభ్యులు గ్రామంలో అంతట వెతికిన ఎలాంటి ఆచూకీ తెలియలేదు కాగా శనివారం నాడు ఉదయం అందాక 6:30 గంటల సమయంలో పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన దూదేకుల యాదుల్ ఫిర్యాదుదారుడైన సారా వెంకటేశం వద్దకు వచ్చి నీ చిన్న కొడుకు తనీష్ మన గ్రామ సంద్రుకుంట చెరువు నందు చనిపోయి నీటిపై తేలియున్నాడని తెలుపగా వెంటనే ఫిర్యాది మరియు తన కుటుంబ సభ్యులు సంద్రుకుంట చెరువు వద్దకు వెళ్లి చూడగా ఫిర్యాదు కొడుకు అగు సారా తనీష్ నీటిలో పడి చనిపోయి పైకి తేలి ఉన్నాడు, మృతుడవు తనీష్ చెరువు నందు ఆటలాడుకుంటూ ప్రమాదవశత్తుగా చెరువులో పడినందువలనే మరణించినాడని తెలియగా వెంటనే కొల్చారం ఎస్ఐ అహ్మద్ మోహినోద్దీన్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తము మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.


# శ్రీ వెంకటాచల దివ్య క్షేత్రాన్ని దర్శించుకున్న కౌన్సిలర్ పులి మామిడిమమత రాజు



**సదాశివపేట ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి:**
రామ మండలంలోని వెంకటాపూర్ గ్రామ అతి సమీపంలో స్వయంబుగా వెలసిన శ్రీ వేంకటాచల దివ్య క్షేత్రంను శనివారం 12వ వార్డ్ కౌన్సిలర్ పులిమామిడి మమత రాజు సందర్శించి ఆలయ ప్రధాన అర్చకులు అఖిలేష్ పాండే ఆధ్వర్యంలో పద్మావతిసమేత శ్రీ వెంకటేశ్వర స్వామికి ప్రతేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. తదుపరి అర్చకులు వేద మంత్రాలతో వారిని ఆశీర్వదించారు. తదుపరి వారి అత్తగారైన క్రీ. శే. పులిమామిడి బాగమ్మ పేరు మీద శాశ్వత అన్నదాన కార్యక్రమానికి విరాళంగా 25,116 రూపాయలను ఆలయకమిటీ వారికి రాయించడం జరిగింది. ఆలయ కమిటీ వారు ఆమెను శ్రీ వారి శాలువాతో ఘనంగా సన్మానించారు. తదుపరి పండల జగదీశ్వర్ పంతులు మాతృమూర్తి క్రీ.శే.అనంతమ్మ పేరున నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చిల్వేరి వెంకటేశం, ప్రధాన కార్యదర్శి తాటికొండ నాగనాథ్, క్యాషియర్ షోలాపురం రాజు, కౌన్సిలర్ ఎర్రోళ్ల విశాలి, నాగారం పెంటయ్య, మల్లిఖార్జున్ సుధాకర్, గోపాల్, శమంత, సుగుణ, అఖిల్, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# నీటి సమస్యను తీర్చండి

## సర్వసభ్య సమావేశంలో కౌన్సిలర్ మాణెమ్మ



**సదాశివపేట ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి:**రానున్నది ఎండాకాలమని పట్టణంలోని 6వ వార్డు శ్రీకృష్ణ నగర్ కాలనీలో గత రెండు సంవత్సరాలుగా చెడిపోయిన బోర్లను బాగు చేయాలని అదేవిధంగా అవసరం ఉన్న చోట కొత్త బోర్లు వేయించాలని శనివారం మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ మునిపల్లి అంజమ్మ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశం లో వార్డు కౌన్సిలర్ మాణెమ్మ అధికారులను కోరారు. సదాశివపేట పట్టణంలో ఈ మధ్యకాలంలో వేసినటువంటి సిసి రోడ్లు ఇసుక వాడకుండా పూర్తిగ డస్ట్ ఉపయోగించి నాసిరకంగా నిర్మించారని 4వ వార్డు కౌన్సిలర్ నసిరుద్దీన్ ఇంజనీర్ పై మండిపడ్డారు. పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ వార్డులలో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. పట్టణంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని వెంటనే వీధి కుక్కలను అరికట్టాలని తెలిపారు.

# ఉపాధిహామీ ద్వారా నల్లవాగు నీటి మళ్లింపు

## ఫీల్డ్ అసిస్టెంట్ గుమ్మడి రఘువీర్





**కల్హే ర్.ఫిబ్రవరి 28. ట ప్రజా జ్యోతిః** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్. ప్రధానా యొక్క పైన నల్లవాగు వృధా నీళ్లను పోకుండా కాముని చెరువు మరియం కుంట తదితర చెరువులకు చెడిపోయిన కాలువల ద్వారా వృధా నీటిని సద్వినియోగం చేసుకోవాలని ఎట్టి పని ద్వారా ఉపాధి హామీలకు పని దొరుకుతుంది రైతులకు మనం సేవ చేసినట్టు అవుతుందని కావున ప్రతి ఒక్కరు ఉపాధిహామీ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని తెలిపారు. వచ్చే ప్రతీ నీట్టి చుక్క వృధాకాకుండా మొత్తము రైతుల పంట పొల్లలకు మరియు మగ్రికుంఠకు నిరును అందించి ఆ రైతులకు కుడా సాగు నీరును అందించాలని మన ఉపాధి హామీ ద్వారా కాలువ పనులు చేయడము జరిగింది కావున అందరు పనికి రావాలని తెలియజేస్తున్నారు.

# మెదక్ జిల్లాను రాష్ట్రశీలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలి

## జిల్లాఇంచార్జి ,కార్మిక,గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

**మెదక్ ప్రతినిధి ( ప్రజాజ్యోతి ):**
మెదక్ జిల్లాను రాష్ట్రశీలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలనీ మంత్రి వివేక్ వెంకటస్వామి జిల్లా కలెక్టర్ కు సూచించారు.శనివారం జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మంత్రి వివేక్ వెంకటస్వామి నీ సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో పుష్ప గుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. మెదక్ జిల్లాను రాష్ట్రశీలోనే ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలనీ, ప్రజాప్రభుత్వానికి మరింత మంచి పేరు తేవాలన్నారు.జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. తన శక్తి వంచనతో అహర్నిశలు పనిచేసి జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తెస్తామన్నారు.



# ఐ.బి. పి. ఎస్. పరీక్షలో నజియా నిషాత్ ప్రతిభ

**పట్టుదలకు కృషికి మారుపేరు మహిళ మణి**

**చిన్నతనంలో తండ్రి మరణం.తల్లి ప్రేరణతో ముందడుగు**



**కల్హే ర్. 28.ఫిబ్రవరి. ట(ప్రజా జ్యోతిః** సంగారెడ్డి జిల్లాలోని మారుమూల ప్రాంతం అభివృద్ధికి చాలా దూరంలో ఉన్నటువంటి మండల కేంద్రమైనకల్హేర్ మండలం బీబీపేటకు చెందిన నజియా నిషాత్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగం సాధించింది. నాజియా నిషాద్ చిన్నతనంలోనే తండ్రిని పోగొట్టుకున్న పుట్టెడు దుఃఖంలో అమ్మ పడ్డ కష్టాలను అధిగమించి కష్టాల నష్టాల పడవలో ప్రయాణించి తన కష్టానికి ఫలితం అందించిన మణిరత్నం మహిళ యువతులకు ఆదర్శ రాలుగా నిలిచింది. నజియా నిషాత్.ఇన్స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ (ఇబప్స్ ) పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించి క్లర్క్ ఎంపికైంది. పేద కుటుంబం నుంచి వచ్చి ఎలాంటి కోచింగ్ లేకుండా తన తల్లి ప్రోత్సాహంతో ఉద్యోగం సాధించినట్లు నజియా తెలిపింది.ఇటీవలే సెంట్రల్ బ్యాంక్. పి. ఓ గా, నేడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా క్లర్క్ ఎంపికై పలువురికి ప్రేరణనిచ్చింది. పలువురు యువతీ యువకులు కష్టాన్ని నమ్ముకుని పట్టుదల కృషితో సాధించాలని కోరిక తపన కృషి ఉంటే కర్తవ్య నిర్వహణపై ఏకాగ్రత ఉంటే ఏదైనా సాధించడానికి మంచి అవకాశం ఉంటుందని వక్తలు ఆమెను ప్రశంసించారు కావున ప్రతి ఒక్కరూ కష్టాన్ని నమ్ముకొని ఓపిక సహనంతో కర్తవ్య నిర్వహణ ముందున్న గమ్యాన్ని చేరుకోవాలని కోరారు.

# బైపాస్ రోడ్‌లారీ బస్సును ఢీ కొట్టి 15 మందికి తీవ్ర గాయాలు

**గాయాలైన వారిని 108 వాహనం లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు**





**సదాశివపేట ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి:** జాతీయ రహదారి65 బైపాస్ రోడ్డు మూలమలుపు వద్ద శనివారం నాడు 10 గంటల ప్రాంతంలో జహీరాబాద్ నుండి సదాశివపేట వస్తున్న బస్సు నెంబర్ ఏపీ 29 జెడ్ 03 30 ను సదాశివపేట జహీరాబాద్ వైపు వెళ్తున్న లారీ నెంబర్ కెఏ 32 ఏ ఏ1271 అతివేగంగా బస్సును ఢీకొనడంతో 15 మంది ప్యాసింజర్లకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని 108 వాహనంలో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సంఘట జరిగిన చోటా గంటసేపు వాహనాలు నిలిచిపోయాయి. సంఘటన స్థలానికి పోలీస్ రావడంతో ప్రమాదానికి గురి అయిన బస్సును లారీని క్రేన్ సహాయంతో పక్కకు జరిపి రోడ్డు క్లియర్ చేశారు. స్థానిక సీఐ వెంకటేష్ వారి సిబ్బంది కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఉద్యమ నేత ఆర్ కృష్ణయ్య తనయుడు రాగ్య అరుణ్ కు సన్మానం

**సదాశివపేట ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి:** సదాశివపేట లో రాజ్యసభ ఎంపీ. బిసి ఉద్యమ నేత శ్రీ ఆర్ కృష్ణయ్య కుమారుడు జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ర్యాగ అరుణ్ సొంత గ్రామానికి వెళ్తు సదాశిపేట జి టి ఆర్ ఆఫీసుకు శనివారం రావడం జరిగింది. జి టి ఆర్ కుమారుడు గారెల అరుణ్ కుమార్ ఆఫీసులో బిసి ఉద్యమ నేత ర్యాగ అరుణ్ ను శాలువాతో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యశీ ఈశ్వర్ బిసి విద్యార్థి సంఘం జాతీయ జాయింట్ కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.



# హోరాహోరీగా బగ్గీల వేగం.. ఇంజనీరింగ్ నైపుణ్యం



**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):**
నర్సాపూర్ సమిపెంలోని బి.వి. రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వేదికగా జరుగుతున్న 'మెకానికల్ బాజా సే ఇండియా 2026' పోటీలు మూడవ రోజు ఉత్కంఠభరితంగా సాగాయి. విద్యార్థులు తాము రూపొందించిన బగ్గీలతో అద్భుతమైన ఇంజనీరింగ్ నైపుణ్యాలను ప్రదర్శించారు. శనివారం వాహనాల భద్రతా ప్రమాణాలను పరిశీలించే టెక్నికల్ ఇన్‌స్పెక్షన్, బ్రేక్ టెస్టులు నిర్వహించారు. మొత్తం 42 వాహనాలు టెక్నికల్ ఇన్‌స్పెక్షన్ పూర్తి చేసుకోగా.. 35 వాహనాలు బ్రేక్ టెస్టులో ఉత్తీర్ణత సాధించి ఫైనల్ రౌండ్స్'కు అర్హత సాధించినట్లు కన్వీనర్ అలీ సయ్యద్, జాయింట్ కన్వీనర్ డాక్టర్ మురళికృష్ణ తెలిపారు. విద్యార్థుల నూతన ఆవిష్కరణలకు ఈ వేదిక నిదర్శనమని కో-కన్వీనర్ లలితా పాత్రను పేర్కొన్నారు. **పరిశ్రమకు, విద్యకు అనుసంధానం!**కార్యక్రమంలో భాగంగా 'అనుభవాధారిత అభ్యాస విధానం'పై నిర్వహించిన ప్యానెల్ చర్చ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఐఐటీ హైదరాబాద్, ఐఐటీ తిరుపతి సహా పలు పరిశ్రమల ప్రతినిధులు పాల్గొని.. విద్యార్థులు పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలను ఎలా పెంపొందించుకోవాలో వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దూబే, డైరెక్టర్ లక్ష్మి ప్రసాద్, ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ బాలాజ్ సుబ్రమణ్యం, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.**నేడు బగ్గిల... చివరి ఘట్టం:'ఆదివారం ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు అత్యంత కీలకమైన 'ఎండ్యూరెన్స్ రేస్' జరగనుంది. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నారు.'**



# ఆశ్రమంలో ఆరా తీసి-అధికారులను ఆదేశించి

**- విజన్ వృద్ధాశ్రమ పర్యవేక్షణ- జూనియర్ సివిల్ జడ్జి**

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి) :**
మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నర్సాపూర్ జూనియర్ సివిల్ జడ్జి హేమలత శనివారం పట్టణంలోని విజన్ వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. ఆశ్రమంలోని వృద్ధులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెన్షన్లు రావడం లేదని, ఆధార్ కార్డులు లేక ప్రభుత్వ పథకాలకు దూరమవుతూ.. ఇబ్బందులు పడుతున్నామని వృద్ధులు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై న్యాయమూర్తి తక్షణమే స్పందిస్తూ.. ఆర్డీవో, మెడికల్ ఆఫీసర్, ఆధార్ సెంటర్ నిర్వాహకులతో ఫోన్‌లో సమీక్షించారు. వృద్ధులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేయాలని, ఆధార్ సమస్యలను పరిష్కరించి పెన్షన్లు అందేలా చూడాలని అధికారులను



ఆదేశించారు. సమాజంలో వృద్ధుల పట్ల ప్రతి ఒక్కరూ ప్రేమ భావంతో ఉండాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు పట్లోళ్ల అపర్ణ, సుధాకర్ రెడ్డి, సూపర్వైజర్ సుజాత రెడ్డి, కోర్టు సిబ్బంది అరుణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ పాఠశాలలో స్వయం సపరిపాలనదినోత్సవం

**ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ హరికృష్ణ**



**సదాశివపేట ఫిబ్రవరి 28 ప్రజాజ్యోతి:**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తంగడపల్లి యందు శనివారం నాడు విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవం మరియు జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమం ఉద్దేశించి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీ హరికృష్ణ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైందని మరియు గురువుకు స్థానం చాలా ఉన్నతంగా ఉంటుందని మామూలు స్థాయి వ్యక్తి నుంచి దేశ అత్యున్నత స్థాయి వ్యక్తుల వరకు అందరూ ఉపాధ్యాయుల ద్వారా తీర్చిదిద్దిన వారేనని తెలిపినారు స్వయం పరిపాలన దినోత్సవ సందర్భంగా ఒకరోజు ఉపాధ్యాయులు కావడం వల్ల విద్యార్థులకు పాఠశాల అడ్మినిస్ట్రేషన్ ఉపాధ్యాయ వృత్తి యొక్క విలువలు మరియు సాధక బాధలు చదువు యొక్క ప్రాముఖ్యత తెలిసి వస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా సాయి చరణ్ డిఇఓ అరుణ్ కుమార్ ఉపాధ్యాయ ఉపాధ్యాయునులుగా నవ్య శ్రీ వైష్ణవి దీవెన కీర్తన సమీరా రాకేష్ హర్షవర్ధన్ ఉదయ్ నరసింహ పాల్గొన్నారు.
పాఠశాల ఉపాధ్యాయులు శివలింగ. శంకర్రావు రాములు. దేవదాస్. సంతోష్ కుమార్. మురళీకృష్ణ. శ్రీమతి శ్రీదేవి. శ్రీమతి కల్పనా మేడం పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**-మున్సిపల్ చైర్ పర్సన్ కూన వనిత సంతోష్**

**-నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లకు ఘన సన్మానం**

సంగారెడ్డి: (ప్రజా జ్యోతి):
నాయి బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సంగారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్ తెలిపారు. శనివారం సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయంలో సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ కూన వనిత సంతోష్, వైస్ చైర్మన్ షేక్ షఫీ హైహ్మద్, కౌన్సిలర్లు వీణ హరీష్, నవాజ్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్ లకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ వనిత మాట్లాడుతూ... సంగారెడ్డి నాయి బ్రాహ్మణుల సమస్యలను త్వరగా పూర్తి చేస్తామన్నారు. త్వరలోనే నాయి బ్రాహ్మణుల కమిటీ హాల్ కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి దృష్టికి తీసుకుపోయి నూతన భవనాన్ని మంజూరు చేసే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజలు నూతన



పాలకవర్గంపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా మున్సిపాలిటీలోని సమస్యలను గుర్తించి వారి పరిష్కారం కోసం నిరంతరంకృషి చేస్తామని తెలిపారు. కౌన్సిలర్లను సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ముందుకువెళ్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రతిభా ప్రదర్శనతో మెరిసిన సైన్స్ వేడుకలు

**106 నమూనాలతో ఆకట్టుకున్న శ్రీచైతన్య విద్యార్థులు**




తూప్రాన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 28:
జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా తూప్రాన్ శ్రీచైతన్య పాఠశాల -2లో సైన్స్ దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం వ్యాస రచన, ఉపన్యాస పోటీలు నిర్వహించగా, విద్యార్థులు విశేషంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థులు తయారు చేసిన 106 సైన్స్ నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆధునిక సాంకేతికత, పర్యావరణ పరిరక్షణ, అంతరిక్ష పరిశోధనలు



వంటి అంశాలపై రూపొందించిన నమూనాలు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తూప్రాన్ మండల విద్యాధికారి డాక్టర్ పార్వతి సత్యనారాయణ హాజరై విద్యార్థుల ప్రతిభను అభినందించారు. భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశానికి గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు. అంతర్జాతీయ మాథ్స్ ఒలింపియాడ్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెడల్స్ మరియు సర్టిఫికెట్లు అందజేయడం కార్యక్రమానికి ప్రత్యేకతను చేకూర్చింది. ఈ వేడుకల్లో కొంపల్లి జోన్ ఏ.జి.యం రమణరావు, జోనల్ కోఆర్డినేటర్ రవి, అసిస్టెంట్ జోనల్ కోఆర్డినేటర్ సోమేశ్, పాఠశాల ప్రిన్సిపల్ మల్లికార్జున్ రెడ్డి, డీన్ ప్రసాద్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీనిధి పాఠశాలలో ఘనంగా సైన్స్ డే




అందోలు, ఫిబ్రవరి 28, (ప్రజాజ్యోతి):
జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని జోగిపేట శ్రీనిధి పాఠశాలలో శనివారం ఘనంగా సైన్స్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్ట్ లను పాఠశాలలో ప్రదర్శించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పాఠశాలలో కొనసాగిన సైన్స్ పండగలో విద్యార్థులు, తల్లిదండ్రులు, పట్టణ ప్రజలు పాఠశాలను సందర్శించి విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టుల గురించి అడిగి తెలుసుకున్నారు. సందర్శకులు విద్యార్థుల ప్రతిభను మెచ్చుకుని, స్టార్ లు అందజేసి గుర్తించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ స్పందిస్తూ.. ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త సర్ సీవీ రామన్ సరిగ్గా 98 ఏళ్ల క్రితం 1928 ఫిబ్రవరి 28న 'రామన్ ఎఫెక్ట్' ను ప్రపంచానికి చాటిచెప్పారు. ఈ చారిత్రాత్మక ఆవిష్కరణ 1930లో ఆయనకు నోబెల్ బహుమతి తెచ్చిపెట్టింది. సైన్స్ రంగంలో నోబెల్ అందుకున్న తొలి ఆసియావాసిగా రామన్ ప్రసిద్ధి గాంచారు. ఆ మహనీయుని స్మరణార్థం, దేశంలో శాస్త్రీయ దృక్పథాన్ని, పరిశోధనా జిజ్ఞాసను పెంచే లక్ష్యంతో ప్రతి ఏటా దేశవ్యాప్తంగా ఈ రోజును సైన్స్ పండుగలా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా తమ పాఠశాలలో కూడా విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు సైన్స్ డే ను నిర్వహించినట్లు తెలిపారు. తక్కువ టైంలో బెస్ట్ మోడల్స్ చేసిన విద్యార్థులను వారి గైడ్ టీచర్లను ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అభినందించారు.



# మత్తు పదార్థాలపై ఉక్కుపాదం

**వెల్దుర్తి మండల కేంద్రంలో అకస్మిక తనిఖీలు**

**వ్యాపారులకు స్పష్టమైన అలర్ట్**

వెల్దుర్తి ప్రజాజ్యోతి ఫిబ్రవరి 28: వెల్దుర్తి మండల కేంద్రంలోని పలు



దుకాణాలపై శనివారం మెదక్ డాగ్ స్క్వాడ్ బృందం ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. మత్తు పదార్థాల నిల్వలు, రహస్య విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించిన బృందం ప్రతి దుకాణాన్ని క్షుణ్ణంగా పరిశీలించింది. అక్రమంగా మత్తు పదార్థాల వ్యాపారం నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు గట్టిగా హెచ్చరించారు. దుకాణాలకే పరిమితం కాకుండా ఎక్కడైనా మత్తు పదార్థాల కొనుగోలు, విక్రయాలపై సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఈ తనిఖీల్లో వెల్దుర్తి పోలీస్ సిబ్బంది కిష్టా గౌడ్, సురేష్, పాండు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి

**సర్పంచ్ దేవ్ సింగ్, ఉప సర్పంచ్ వెంకట నర్సిములు**






కొల్చారం( ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 28: గ్రామ అభివృద్దే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తామని సర్పంచ్ దేవ్ సింగ్, ఉప సర్పంచ్ వెంకట్ నర్సిములు అన్నారు. శనివారం మండలంలోని నాయిని జలాల్పూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో ఉన్న పారిశుద్ధ్య పనులు, విద్యుత్ ,త్రాగునీటి సమస్యల పట్ల తగు జాగ్రత్త లు తీసుకుంటామన్నారు. ఎన్ ఆర్ ఈజిఎస్ నిధుల ద్వారా మహిళా సమైక్య భవనం నిర్మాణం కోసం10 లక్షల రూపాయలు మంజూరైనట్టు తెలిపారు. వారం త్వరలోనే మహిళా సమైక్య భవన నిర్మాణం కోసం భూమి పూజ చేస్తామన్నారు. సమస్యలు పరిష్కరించడానికి మా పాలకవర్గం అన్ని విధాలుగా కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నట్టు పేర్కొన్నారు. ప్రజల సమక్షంలో గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రజల దృష్టికి తీసుకెళ్తామని పాలకవర్గం చేపట్టే అభివృద్ధి పనులను గ్రామ సభలో ప్రజల ముందుచు తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి మౌనిక, జిపిఓ పద్మ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యమే ముఖ్యం

**దోమల నివారణకు ఫాగింగ్ -సర్పంచ్ మధుసూదన్ రెడ్డి**

కొల్చారం (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 28 : ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఫాగింగ్ చేయిస్తున్నట్టు గ్రామ సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం గత కొన్ని ఏళ్ళు గా మురికి కాలువలు శుభ్రం చేయక పోవడంతో దుర్వాసన వెదజల్లడంతో పాటు దోమలు పెరిగాయి. వీటిని నివారించడానికి స్ప్రే మిషన్ తో గ్రామం లోని విధులన్నీ ఫాగింగ్ చేయిస్తున్నట్టు అయన పేర్కొన్నారు. గ్రామంలో ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి అన్నారు. ఉప సర్పంచ్ అంకమ్మ నర్సింలు, వార్డు సభ్యులు కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.





# అల్లిపూర్‌లో ఘనంగా పెద్దమ్మ తల్లి జాతర ఉత్సవాలు

**శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 28:** శివ్వంపేట మండలం అల్లిపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి రెండవ వార్షికోత్సవ జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ చిలుముల సుహాసిని రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. కాంగ్రెస్ నాయకుడు బండారి గంగాధర్ కూడా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే రూప్ల తాండ గ్రామపంచాయతీ పొంద్యా తండాకు చెందిన కాట్రోజ్ బుజ్జి, అల్లిపూర్ గ్రామానికి చెందిన సంద బిక్షపతి నూతన గృహప్రవేశ కార్యక్రమాలకు హాజరై శుభాభినందనలు తెలియజేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రభుత్వం నుంచి కేటాయించిన రూ. 5 లక్షల ఆర్థిక సాయంతో గృహ నిర్మాణాలను పూర్తి చేసుకోవడం జరిగింది, గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొని పట్టు వస్త్రాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కల నెరవేరుతుందని, పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, పేదల ముఖంలో చిరునవ్వు చూడడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం యాదవ్, రాధాకృష్ణ, రూప్ల తాండ సర్పంచ్ కిషన్ నాయక్, అల్లిపూర్ సర్పంచ్ చింతల కుమార్, మన్నె శ్రీనివాస్, వెంకటేష్, చిన్న కృష్ణ, బాలరాజు తదితరులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ ఏరియా 10వ వార్డ్ లో ఎక్కడికక్కడ మురికి నీరు నిలిచిపోయింది





**జహీరాబాద్, ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి న్యూస్ ):** పట్టణములో గల 10వ వార్డ్ లో నాలాల కబ్జా చేసి వెంచర్లు చేసి డబ్బులు పోగేసుకున్నారు. శాశ్వతంగా మోరిల్ల నిర్మాణానికి వెంచర్ లో ప్లాట్లు ముందు మురికి కాలువ స్థలాలను ఏర్పాటు చేసిన వారికే పర్మిషన్ ఇయ్యాలి నాలా కబ్జా చేసిన వారికి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి కానీ మురికి కాల్వల నిర్మాణానికి మున్సి పాలిటీ అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రం ఇచ్చిన జహీరాబాద్ ఆర్డిఓ కి కూడా వినతి పత్రం ఇవ్వడం జరిగింది కబ్జాకు గురైన నాలాల కబ్జా నుంచి తొలగించి శాశ్వత నిర్మాణానికి తోడ్పడాలని,,, 10 నంబర్ వార్డ్ మహమ్మద్ ఇమ్రాన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కావాలని సమస్యలకు పరిష్కారం చూపాలి అని నూతనంగా ఎన్నికైన చైర్మన్ కి మరియు మున్సిపాలిటీ అధికారులకు కోరడం జరుగుతుంది. ఈ మురికి నీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో కాలనీలో నివసించే ప్రజలకు అనేక వ్యాధులు వస్తున్నాయి కాబట్టి తక్షణమే మురికి కాల్వ లను నిర్మాణం పూర్తి చేయాలి అలాగే ఇరిగేషన్ అధికారులతో మున్సిపాలిటీ అధికారులు సాంప్రదించి గతంలో ఉన్న నాలా నక్షలో ఉన్నట్టుగా మురికి కాలువ నిర్మాణం చేస్తే గాంధీనగర్ కాలనీ గుల్షన్ నగర్ కాలనీ సలాం నగర్ కాలనీ జమాలి కాలనీ శాశ్వత పరిష్కారం చూపేలా మున్సిపాలిటీ అధికారు లు వెంటనే పనులు ప్రారంభించాలి మరియు సీసీ రోడ్ల నిర్మాణం విద్యుత్ దీపాలు తాగు నీటి సమస్యకు పరిష్కారం చూపాలి

# విద్యార్థి దశనుండే సైన్స్ పట్ల అభిరుచి కలిగిఉండాలి

**విద్యాధికారి ఎన్.మధు మోహన్**






**హవెలి ఘన్ పూర్ (ప్రజాజ్యోతి ) ఫిబ్రవరి 28:** జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని శనివారం హవేలీ ఘనపూర్ మండల పరిధి లోనీ ఉన్నత పాఠశాల కూచన్ పల్లి లో ఘనముగా సైన్స్ దినోత్సవాన్ని జరుపుకున్నారు. కార్యక్రమం లో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు. సీవీ రామన్ చిత్ర పటానికి పూల మాల వేసి ..సీవీ రామన్ సైన్స్ పట్ల ఆయన చేసిన కృషి నీ కొనియాడారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి. ప్రాథమిక స్థాయి నుండే ఆలోచించే అలవాటును, ప్రతి సమస్యకు సాధన చేసే విధముగా. వారి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. సీవీ రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్. ఈ రోజు భారత దేశానికి మంచి పేరు తెచ్చిదని ఈ రోజు వరకు కనుగొన్న ప్రతి కొత్త విషయం వెనుక రామాను ఎఫెక్ట్ దాగి ఉన్నదని, విద్యార్థులు మూఢ నమ్మకాలు పట్ల దూరముగా ఉండాలని, మంచి క్రమ శిక్షణతో చదివి శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశానికి మంచి పేరు తేవాలని ఆయన అన్నారు. సైన్స్ ఉపాధ్యాయులు ఎల్ మల్లా రెడ్డి మాట్లాడుతూవిద్యార్థి ప్రతి చిన్న విషయంపై ఆలోచించే తత్వాన్ని అలవర్చుకోవాలని మరియు తరగతి గదిలో ఉండే శాస్త్రవేత్తలు గా సివి రామన్ ఎదిగారని అదే మాదిరిగా మీరు కూడా శాస్త్రవేత్తల జీవితాలను ఆదర్శం చేసుకొని రాబోయే కాలంలో భావి భారత పౌరులుగా తయారై మరో సివి రామన్ లాగా కొత్త విషయాలను కనుగొని భారతదేశానికి మంచి పేరు తేవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులుశశి కుమార్ రెడ్డి , గంగమని సీనియర్ ఉపాధ్యాయులు శివరాజ్ , రుక్మిణి , ఎల్లం, సంతోషి కుమారి, సందీప్ రెడ్డి, విమల ,కృష్ణవేణి కొండల్ రెడ్డి, రాజేందర్ రెడ్డి ,శ్రీనివాస్ శశి కుమార్, చక్రపాణి ,రాజుఎం అర్పీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తూప్రాన్‌లో ఎక్సైజ్ దాడులు- 208 గ్రాముల గంజాయి స్వాధీనం

**డ్రగ్స్ మాఫియాపై ఉక్కుపాదం -- ఇద్దరిపై కేసులు నమోదు**

**తూప్రాన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 28:** మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో ఎక్సైజ్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించి 208 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. మెదక్ జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ అధికారి శ్రీ జి. శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు డిటిఎఫ్ మెదక్ సీఐ గోపాల్ ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్ నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా అక్రమంగా గంజాయి విక్రయాలు చేస్తున్న జి. వికాస్ ను పట్టుకుని విచారించగా, అతని వద్ద నుంచి 208 గ్రాముల గంజాయి లభించింది. ఈ గంజాయిని అధిక లాభాల కోసం విక్రయించాలనే ఉద్దేశంతో సంఘ నరసింలు అనే వ్యక్తి అందజేశాడని వికాస్ వెల్లడించినట్లు అధికారులు తెలిపారు. ఈ మేరకు జి. వికాస్ మరియు సంఘ నరసింలుపై కేసులు నమోదు చేసి, తదుపరి విచారణ నిమిత్తం నర్సాపూర్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించినట్లు సీఐ గోపాల్ తెలిపారు. గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల విక్రయం, వినియోగం చట్టరీత్యా తీవ్రమైన నేరమని అధికారులు స్పష్టం చేశారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈ దాడుల్లో డిటిఎఫ్ ఎస్ఐ బాలయ్య, హెడ్ కానిస్టేబుల్స్ చంద్రయ్య, ఎల్లయ్య, కానిస్టేబుళ్లు రాజు, నరేష్, రవి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.




# మంత్రి దామోదర చొరవతో శరవేగంగా అభివృద్ధి పనులు

**-అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్**

**-ఎస్ హెచ్ జి నూతన భవన నిర్మాణ పనులు ప్రారంభించిన సర్పంచ్ సునీత మహిపాల్**

**అందోలు, ఫిబ్రవరి28, (ప్రజాజ్యోతి):** ప్రజా పాలనలో మంత్రి దామోదర రాజనర్సింహ చొరవతో అందోలులో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. అందోలు మండల పరిధిలోని కన్సాన్ పల్లిలో శనివారం సర్పంచ్ సునీత మహిపాల్ మహిళా సమాఖ్య సంఘ సభ్యులతో కలిసి ఎస్ హెచ్ జి నూతన భవన నిర్మాణ పనులు ప్రారంభించారు. సంఘ సభ్యులు సమావేశం ఏర్పాటు చేసుకోవడానికి, గ్రూపు కార్యకలాపాలు నిర్వహించుకునేందుకు మన గ్రామంలో నూతన భవనం నిర్మించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్ మాట్లాడుతూ.. మంత్రి దామోదర రాజనర్సింహ ప్రత్యేక చొరవతో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొనసాగుతున్న ప్రజా పాలనలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని అన్నారు. ప్రజా సంక్షేమం, మహిళ అభ్యున్నతితో కూడిన అభివృద్ధి దిశగా మంత్రి దామోదర రాజనర్సింహ చేస్తున్న కృషికి మనమంతా కృతజ్ఞులుగా ఉండాలన్నారు. గ్రామం అభివృద్ధి పథంలో దూసుకు పోయేందుకు అవసరమైన నిధుల మంజూరు కోసం త్వరలో మంత్రిని కలువనున్నట్లు తెలిపారు, మంత్రి ఆశీర్వాదంతో గ్రామానికి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి, గ్రామ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సునీత మహిపాల్, ఉపసర్పంచ్ పెంటయ్య, వార్డు మెంబర్లు కవితా ప్రభు, లక్ష్మీ సదానందం, మోహన్, రమాదేవి దుర్గయ్య, మహిళా సంఘాల గ్రామ వివో అధ్యక్షులు తలారి వరలక్ష్మి, దండు విజయ, మాజీ ఎంపిటీసి బాలయ్య, నాయకులు మొరబోయిన కృష్ణ, ఈశ్వర్, బాల్ రాజ్, మచ్చేందర్, గ్రామ పెద్దలు నాగభూషణం, వెంకయ్య, సత్తయ్య, శంకరయ్య, మాణయ్య, క్రిష్ణ లతో పాటు అధికారులు ఏఈ క్రిష్ణ, కార్యదర్శి నాగరాజు, వివో ఆంజనేయులు, రేణుక రవి తదితరులు పాల్గొన్నారు.



# "ప్రమాదాలు విధి కాదు - నిర్లక్ష్యపు నేరం"

**నిర్లక్ష్యానికి చెక్ - ప్రాణ రక్షణకు పోలీసుల పిలుపు**

**-డ్రైవర్ల నిర్లక్ష్యమే ప్రమాదాలకు ప్రధాన కారణం -హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి- ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**-మైనర్లు డ్రైవింగ్ చేస్తే తల్లిదండ్రులపై కేసులు తప్పవు-డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు**

**-ప్రమాద బాధితులకు సహాయం చేస్తే 25,000 నగదు ప్రోత్సాహకం**






**తూప్రాన్ ప్రజాజ్యోతి ఫిబ్రవరి 28:**
రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించి ప్రజలకు భద్రమైన ప్రయాణాన్ని అందించాలనే దృఢసంకల్పంతో మెదక్ జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జాతీయ రహదారి--44పై తూప్రాన్ టోల్ గేట్ వద్ద " అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని భారీ స్థాయిలో నిర్వహించారు. సుమారు 500 మంది పాల్గొన్న ఈ కార్యక్రమానికి మెదక్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా హాజరై రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. **డ్రైవర్ల నిర్లక్ష్యమే ప్రమాదాలకు మూలం:**ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాల్లో అధిక శాతం డ్రైవర్ల నిర్లక్ష్యం, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, మొబైల్ వినియోగం, అలాగే చూపు సమస్యలను పట్టించుకోకపోవడమే ప్రధాన కారణాలని వివరించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో చూపు లోపాల కారణంగా ప్రమాదాలు పెరుగుతున్నాయని హెచ్చరించారు. ప్రతి డ్రైవర్ క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవడం అత్యవసరమని సూచించారు. **ఉచిత నేత్ర పరీక్షలు -- ఆరోగ్య సేవలందింపు:-** ఈ కార్యక్రమంలో ఆటో, బస్సు, లారీ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేశారు. అలాగే బీపీ, షుగర్ వంటి ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు కూడా నిర్వహించారు. ట్రాఫిక్ నియమాల ప్రాధాన్యత, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగంపై ప్రత్యేక అవగాహన కల్పించారు. **ట్రాఫిక్ నియమాలపై కఠిన హెచ్చరిక:-**ద్విచక్ర వాహనదారుడితో పాటు పిలియన్ రైడర్ కూడా ఐఎస్ఐ ప్రమాణిత హెల్మెట్ ధరించాల్సిందేనని, కారులో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని ఎస్పీ స్పష్టం చేశారు. మద్యం సేవించి డ్రైవింగ్, అతివేగం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, ఎడమ వైపు ఓవర్టేకింగ్ వంటి ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రమాదాలు విధి కాదని, అవి మన నిర్లక్ష్య ఫలితమేనని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ కుటుంబ భద్రత కోసం ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని పిలుపునిచ్చారు. **"గోల్డెన్ అవర్"లో సహాయం ప్రాణరక్షణకు కీలకం:-**ప్రమాదం జరిగిన వెంటనే బాధితులను ఆసుపత్రికి తరలిస్తే ప్రాణాలు కాపాడే అవకాశాలు అధికంగా ఉంటాయని తెలిపారు. ఫోటోలు, వీడియోలు తీయకుండా బాధితులకు సహాయం చేయడం మానవత్వమని గుర్తుచేశారు. ప్రమాద బాధితులకు సహాయం చేసిన వారికి కేంద్ర ప్రభుత్వం -25,000 నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తుందని వెల్లడించారు. **విద్యార్థులకు ప్రోత్సాహం:-**పదో తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్లు, జియామెట్రీ బాక్సులను ఎస్పీ స్వయంగా అందజేశారు. అనంతరం రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్, సీఐలు జాన్ రెడ్డి, రంగ కృష్ణ, సందీప్ రెడ్డి, జీఎంఆర్ ప్రతినిధులు, సిఎంఆర్ హాస్పిటల్ సిబ్బంది, వాహన డ్రైవర్లు, విద్యార్థులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్లడం బాధాకరంగా ఉంది

**కలెక్టర్ రాహుల్ రాజ్**

**బదిలి సహజమే వీడ్కోలు ఘనం**

**పూల రథం పై ర్యాలీ గా కలెక్టరేట్ నుండి మెయిన్ గేట్**



**మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి) :**
మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు జిల్లాలోని ఉద్యోగులు,ప్రజలు శుక్రవారం సాయంత్రం ఘనంగా వీడ్కోలు పలికారు. పూలమాలలు శాలువాలు వివిధ జ్ఞాపకాలతో కలెక్టర్ తో పనిచేసిన కాలాన్ని గుర్తుకు చేసుకున్నారు. జిల్లా కలెక్టర్ విద్య వైద్యంలో జిల్లాలో సమూల మార్పులు తీసుకొచ్చారని పలువురు జిల్లా అధికారులు పునరుద్ఘాటించారు. విద్య వైద్యం ప్రధానోజెండాగా కలెక్టర్ రాహుల్ రాజ్ రెండు సంవత్సరాల కాలం బిజీ బిజీగా గడిచిపోయిందని పలువురు తెలిపారు. ప్రజలకు ఉద్యోగులకు పలు సలహాలు సూచనలు ఇస్తూ మార్గదర్శకులుగా ఏ చిన్న సమస్యనైనా అలవోకగా పరిష్కరించి పలువురి మన్ననలు పొందాడని జిల్లా అధికారులు అన్నారు. పూర్వపు కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఇక్కడి ప్రజలతో తనకు విడదీయరాని బంధం ఏర్పడిందని, ఇక్కడి నుండి వెళ్లడం బాధాకరమైన హృదయంతో వెళుతున్నట్లు తెలిపారు. తనకు సహకరించిన అధికారులకు, ప్రజా ప్రతినిధులు, ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.కలెక్టర్ ను, వారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా పూలతో అలంకరించిన వాహనంలో పూలు చల్లుతూ కలెక్టర్ కార్యాలయం నుంచి మెయిన్ గేటు వరకు తీసుకెళ్లి శుభాకాంక్షలు తెలియజేస్తూ వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, ఉద్యోగులు, జిల్లా అధికార యంత్రాంగం అంతా పాల్గొన్నారు.

# స్థానిక మహీంద్రా ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు

**- సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ జి.కవిత దేవి**

**జహీరాబాద్, ఫిబ్రవరి 28( ప్రజా జ్యోతి న్యూస్ ):**
మండల లీగల్ సర్వీసెస్ కమిటీవారి ఆధ్వర్యంలో స్థానిక మహీంద్రా




ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సును సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ శ్రీమతి జి.కవిత దేవి నిర్వహించి విద్యార్థులకు ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు. సమావేశంలో మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి క్రమశిక్షణతో ఉండాలని, చదువుపై శ్రద్ధ వహించి చక్కగా చదువుకోవాలని, చదువుతోపాటు సాధారణ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. బాలికల పట్ల, మహిళల పట్ల ఎవరైనా అసభ్యంగా, దురుసుగా ప్రవర్తించిన వారు కఠిన శిక్షలకు లోనవుతారని తెలియ జేశారు. విద్యార్థినులకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ గురించి వివరించారు. కార్యక్రమంలో మోటార్ వాహనాల చట్టం, బాల కార్మిక నిరోధక చట్టం, బాల్య వివాహ నిర్మూలన చట్టం, ఉచిత న్యాయసేవా సహాయంపై విద్యార్థులకు తెలియజేసారు. మీ చుట్టు బాల్య వివాహ్ బాధితులు, బాల కార్మికులు ఎక్కడైనా ఉన్నట్లు గుర్తిస్తే స్కూల్ ప్రిన్సిపాల్ కు నేరుగా గాని,1098 లేదా 100 కి ఫోన్ ద్వారా గాని, మండల లీగల్ సర్వీసెస్ కార్యాలయంను గాని తెలుపవచ్చని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలియజేసారు. ఏ సమాచారం గురించి తెలుసుకోవాలనుకున్న మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కార్యాలయంను సంప్రదించ వచ్చని తెలిపారు. కార్యక్రమంలో న్యాయ వాది ఇస్మాయిలప్ప పాఠశాల ప్రధానోపాధ్యా యులు లీగల్ సర్వీసెస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పాంబండ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 28:**
శివ్వంపేట మండలం పాంబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించి చక్కగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులుగా పవన్,మండల విద్యాధికారిగా శివకృష్ణ,జిల్లా విద్యాశాఖ అధికారిగా జస్వంత్,ఆర్‌జేడీగా నవీన్ వ్యవహరించారు. ఉపాధ్యాయులుగా వెన్నెల,కీర్తన,స్ఫూర్తి,శ్రీవాణి,దీపక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బాధ్యతలు నిర్వహించిన విద్యార్థులు ఉపాధ్యాయ వృత్తి ఎంతో కష్టతరమైనదని,ప్రతి రోజు ఉపాధ్యాయులు ఎంత శ్రమిస్తున్నారో ఈ రోజు ప్రత్యక్షంగా అనుభవించామని తెలిపారు.క్రమశిక్షణ పాటించాలని, అల్లరి చేయవద్దని ఉపాధ్యాయులు చెప్పినప్పుడు అంతగా అర్థం కాలేదని, కానీ ఈ రోజు ఆ బాధ్యతను నిర్వర్తించడంతో ఉపాధ్యాయుల కష్టం తెలుసుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు,ఉపాధ్యాయులు సదన్ కుమార్, శ్రీధర్ రావు,వేణుగోపాల్ రెడ్డి,జగదీశ్వర్,చెన్ననాయక్,వామన శర్మ,వాణి పాల్గొన్నారు..

## ఎన్నికల నియమావళి ఉల్లంగించి మెదక్ టౌన్ లో కుటుంబంపై దాడి

**మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్**

**నిందితుడు అరెస్ట్, రిమాండ్ కు తరలింపు**

**మెదక్ టౌన్ సీఐ మహేష్**



మెదక్ (ప్రజాజ్యోతి ): మెదక్ పట్టణంలోని పిల్లంబేస్ వీధిలో నివాసముంటున్న మహ్మద్ ఇమ్రాన్ కుటుంబంపై దాడి చేసి, బెదిరింపులకు పాల్పడిన ఘటన మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో కలకలం రేపింది.బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం, 09-02-2026 సోమవారం రాత్రి మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మల్లారెడ్డిపేటకు చెందిన గణేష్, శ్రీను, సురేష్ తదితరులు ఎన్నికల నియామవలి ఉల్లంగించి సుమారు 30 మంది వ్యక్తులతో కలిసి మహ్మద్ ఇమ్రాన్ ఇంటిపైకి వచ్చి దాడికి యత్నించారు. ఎన్నికల్లో డబ్బులు పంచుతున్నాడని ఆరోపిస్తూ, బలవంతంగా ఇంట్లోకి చొరబడి మహ్మద్ ఇమ్రాన్ భార్య, పిల్లలు, సోదరిని తీవ్ర భయభ్రాంతులకు గురిచేశారు.అంతేకాకుండా, "బయటకు వస్తే చంపుతాం" అంటూ బెదిరింపులు చేస్తూ, రాత్రంతా ఇంటి ముందు బైఠాయించి కుటుంబాన్ని ఇంట్లోనే నిర్బంధించినట్లు బాధితుడు ఆరోపించాడు.ఈ ఘటనపై బాధిత కుటుంబం ఫిర్యాదు చేయడంతో, మెదక్ టౌన్ పోలీసులు కేసు నం. 62/2026 నమోదు చేసి విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా ఒక నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించినట్లు మెదక్ టౌన్ సీఐ మహేష్ తెలిపారు.అయితే గతంలో మెదక్ ఎమ్మెల్యే పై దాడికి సంబంధించి నమోదైన కేసు నంబర్లు 61/2026, 64/2026లకు గౌరవ హైకోర్టు నుంచి స్టే ఆదేశాలు ఉన్నందున, ఆ కేసులలో అరెస్టు చేయలేదని టౌన్ సీఐ మహేష్ స్పష్టం చేశారు.

## పేకాట రాయుళ్ల అరెస్ట్

**రామంతాపూర్ అటవీ ప్రాంతంలో జూదంపై టాస్క్ ఫోర్స్ దాడులు**

**7 మంది అరెస్ట్ -- రూ.24,070 నగదు,**

**9 మొబైల్ ఫోన్లు స్వాధీనం**

**జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు**

మెదక్ చేగుంట (ప్రజాజ్యోతి ): మెదక్ జిల్లా చేగుంట మండలం రామంతాపూర్ అటవీ ప్రాంతంలో బొమ్మా బొరుసు (జూదం) ఆడుతున్న వారిపై టాస్క్ ఫోర్స్ పోలీసులు శనివారం దాడులు నిర్వహించి 7 మందిని అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు ఈ ఆపరేషన్ చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.విశ్వసనీయ సమాచారం ఆధారంగా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జూదం ఆడుతున్న వ్యక్తులపై ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 7 మంది జూదగాళ్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.24,070 నగదు మరియు 9 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.అరెస్టయిన వారిని నేరెళ్ల రాజు, మల్లా ప్రభాకర్, ఎలాగందుల నర్సింలు, సాయగౌడ్, కాకోజీ ప్రవీణ్, వనం రాజు, ఉప్పాల నరేష్గా గుర్తించారు. వీరిలో చిట్టోజిపల్లి స్వామి, పోతులగూడ నరేష్, స్వామి, వల్లూరు రాజు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మిగిలిన నిందితులను చేగుంట పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పేకాట, బెట్టింగ్ వంటి అక్రమ చర్యల వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని, ముఖ్యంగా యువత ఇలాంటి చెడు మార్గాలకు దూరంగా ఉండాలని సూచించారు. అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించి ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.



# మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్ అరెస్ట్ అప్రజాస్వామికం

**-కాంగ్రెస్ ప్రభుత్వానికి జిల్లా పోలీస్ యంత్రాంగం కీలు బొమ్మగా మారింది**

**-రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు**

**-భర్తను రిమాండ్ తరలిస్తుంటే భార్య పై అసభ్యకరంగా ప్రవర్తించిన మెదక్ పట్టణ సిఐ పై జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కు ఫిర్యాదు చేసాం**

**- కాంగ్రెస్ కార్యాలయాలుగా మారిన పోలీస్ స్టేషన్లు -మాజీ డిప్యూటీ స్పీకర్,యం. పద్మదేవేందర్ రెడ్డి**




మెదక్ ప్రతినిధి ( ప్రజాజ్యోతి ) : కాంగ్రెస్ పార్టీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడి అక్రమ కేసులు పెడితే భయపడేది లేదని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి హెచ్చరించారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన చివరికి న్యాయస్థానంలో న్యాయమే గెలిచింది అని అన్నారు. మెదక్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు కావాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల పైపై అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేయిస్తున్నారని మండిపడ్డారు. ప్రజల మద్దతు బిఆర్ఎస్ పార్టీకి ఉందని రాజకీయంగా ఎదుర్కోలేకనే పోలీసులను అడ్డము పెట్టుకొని ఇలాంటి కక్ష సాధింపు చర్యలకు పాల్పడి అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు. మల్లికార్జున గౌడ్ ని రాజకీయంగా ఎదుర్కోలేకనే ఇలాంటివి కక్ష సాధింపు చర్యలకు పూనుకొని ఎన్నో కొత్త కేసులు పెట్టి శనివారం ఉదయం వాళ్ళ ఇంటికి వెళ్లి వాళ్ళ అమ్మను, భార్యను పిల్లలను పోలీసులు భయభ్రాంతులకు గురిచేసి మల్లికార్జున గౌడ్ ను అక్రమంగా అరెస్టు చేసి మెదక్ రూరల్ పోలీసు స్టేషన్ కు తరలించడంతో పోలీసులపై మండిపడ్డారు. హైదరాబాదులో రేవంత్ రెడ్డి మెదక్ లో ఎమ్మెల్యే అదే మాటలు కక్ష సాధింపు కేసులు పెడుతున్నారని, ఎక్కడ న్యాయం ఎక్కడ పోలీస్ వాళ్ళకు చట్టం కాదని కేసులు పెడుతున్నారు. ఎస్సీ ఎస్టీలపై కూడా ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టడం విడ్డూరంగా ఉంది అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో అధికార పార్టీ ఎన్నికల కోడ్ ఉల్లంఘన చేశారు ఆయన ఒక కేసు పెట్టలేరు పోలీసులు, సైలెంట్ పీరియడ్లో ప్రచారం చేశారు, డబ్బులు పంచిన పట్టించుకోని పోలీసులు. అదే అధికార పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎవరిని చూపించిన కేసులు పెట్టి అరెస్టు చేశారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీ నాయకుల పై అక్రమ కేసులు పెట్టడం మానుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టిన చివరిగా న్యాయస్థానంలో న్యాయమే గెలిచింది హైకోర్టు స్టే ఇచ్చి బెయిల్ మంజూరు చేసిందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు పోలీసులకు కంప్లైంట్ చేసిన సాక్ష్యాలు చూపించిన కేసులు బుక్ చేయడం లేదని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అధికార పార్టీ ఎమ్మెల్యే నాయకులు కేసులు పెడుతున్నారు, ప్రతిసారి న్యాయం కోసం న్యాయస్థానం వెళ్తున్నాము అక్కడ గెలుస్తున్నామని అన్నారు. పోలీసులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు పార్టీ కార్యకర్తల కంటే ఎక్కువగా పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్ స్టేషన్ అంటే కాంగ్రెస్ పార్టీ స్టేషన్గా మారిందన్నారు.అభం శుభం తెలియని మా పార్టీ నాయకుల మీద కార్యకర్తల మీద అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడులు చేస్తే మేమే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేస్తే ఎఫ్ ఐ ఆర్ చేయడం లేదన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మెదక్ పట్టణంలోఎన్నికల కోడ్ ఉల్లంఘణ జరిగిందన్నారు. అయినప్పటికీ వారి పైన పోలీసులు కేసులు పెట్టడం లేదు అన్నారు.పోలీస్ స్టేషన్ లు అంటే కాంగ్రెస్ పార్టీ కార్యాలయలుగా మారాయని ఆరోపించారు.అనంతరం న్యాయవాది బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ పోలీసు వాళ్ళు కాంగ్రెస్ నాయకుల్లాగా ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. తెల్లవారుజామున మల్లికార్జున్ గౌడ్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులు భయభ్రాంతులకు గురి చేసి ఎక్కడి తీసుకెళ్తున్నారో కూడా చెప్పకుండా అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే చెప్పిన వారి పైన పోలీసులు కేసులు పెడుతూ ఇష్టారీతిగా ప్రవర్తించడం దారుణం అన్నారు. హై కోర్ట్ స్టే ఇచ్చిన వ్యక్తులను అరెస్ట్ చేయరాదు సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ఉన్నప్పటికీ,పోలీసులు అత్యుత్సాహం చూయించి అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మెల్యే చెప్పిన మాటలు విని మల్లికార్జున్ గౌడ్ ను అరెస్ట్ చేశారు. దానికి తగిన మూల్యం భవిష్యత్తు లో పోలీసులు చెల్లించక తప్పదని హెచ్చరించారు. రాజకీయ ఒత్తిడిలకు లోనైచట్టాన్ని అతిక్రమించి కేసులు పెడితే పోలీసులు బాధ్యులవుతారని అన్నారు. ఈ విషయంలో హెచ్ఆర్సీకి, ఎస్సీ, ఎస్టీ కమిషన్ కు న్యాయస్థానానికి వెళ్తామన్నారు.అనంతరం మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆరేళ్ళ మల్లిఖార్జున్ గౌడ్ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వేలువడినప్పటి నుంచి నేటి వరకు అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎమ్మెల్యే కుట్రపన్ని అక్రమంగా కేసులు పెట్టారని ఆరోపించారు. హైకోర్టు స్టే ఇచ్చినప్పటికీ పట్టణ సిబ్బంది పట్టణ సీఐ తన సిబ్బందితో వచ్చి ఎక్కడికి తీసుకెళ్తున్నారు చెప్పకుండా తన కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేస్తూ అరెస్ట్ చేశారాని తెలిపారు.అక్రమ కేసులు పెట్టిన వారిని న్యాయస్థానానికి ఈడుస్తామన్నారు. మల్లిఖార్జున్ గౌడ్ పై నమోదు అయిన కేసును సీనియర్ న్యాయవాదులు మాదవరెడ్డి దేవేందర్ రెడ్డి, జీవన్ రావు, మాయా వెంకటేశం, ప్రశాంత్, చిరంజీవి,సుధాకర్, ఇప్ప సాయి కుమార్, మల్లూరి రాకేశ్ లు మల్లిఖార్జున్ గౌడ్ తరుపున న్యాయస్థానంకు వాదనలు వినిపించడం జరిగింది.అనంతరం మల్లిఖార్జున్ గౌడ్ కు బెయిల్ మంజూరు చేశారు.ఈ సందర్భంగా మెదక్ పట్టణ,మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కోర్టు వద్దకు చేరుకొని మల్లిఖార్జున్ గౌడ్ కు మద్దతుగా నిలిచారు. మల్లిఖార్జున్ గౌడ్ బెయిల్ మంజూరు కావడంతో హర్షం వ్యక్తం చేశారు.



# తూప్రాన్‌లో గంజాయి పట్టివేత.. ఒకరి అరెస్టు

**- 208గ్రా గంజాయి స్వాధీనం- మరొకరిపై కేసు నమోదు**






**నర్సాపూర్/తూప్రాన్ (ప్రజాజ్యోతి):** తుప్రాన్ పట్టణంలో ఎక్సైజ్ అధికారులు శనివారం జరిపిన మెరుపు దాడుల్లో గంజాయి ముఠా గుట్టు రట్టయింది. జిల్లా ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు.. డీటీఎఫ్ సీఐ గోపాల్ తన సిబ్బందితో కలిసి పట్టణంలో తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అక్రమంగా గంజాయి విక్రయాలు జరుపుతున్న జి. వికాస్ అనే వ్యక్తిని పట్టుకున్నారు. అతని వద్ద తనిఖీ చేయగా 208 గ్రాముల ఎండు గంజాయి లభ్యమైంది. **విక్రేత అరెస్టు.. సరఫరాదారు పరారీ!**అధికారుల విచారణలో వికాస్ విస్తుపోయే నిజాలు వెల్లడించాడు. సంఘ నర్సింలు అనే వ్యక్తి తనకు ఈ గంజాయిని ఇచ్చాడని, దీనిని ఎక్కువ ధరకు ఇతరులకు విక్రయించాల్సిందిగా సూచించినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. దీంతో అధికారులు వికాస్‌తో పాటు గంజాయి సరఫరా చేసిన సంఘ నర్సింలుపై కూడా కేసులు నమోదు చేశారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం కేసును "నర్సాపూర్ ఎస్. హెచ్. ఓ"కుఅప్పగించినట్లుసీఐగోపాల్ తెలిపారు. **సమాచారం ఇస్తే రివార్డు.. పేర్లు గోప్యం!**సమాజానికి గంజాయి పెద్ద ముప్పుగా మారింది. ఇలాంటి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడినా, సేవించినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు. ఎవరైనా అక్రమంగా గంజాయి విక్రయిస్తున్నట్లు తెలిస్తే తక్షణమే అధికారులకు సమాచారం అందించాలనీ, సమాచారం ఇచ్చిన వారి వివరాలను అత్యంత గోప్యంగా ఉంచుతామని ఎక్సైజ్ డీటీఎఫ్ సీఐ గోపాల్ పేర్కొన్నారు. ఈ దాడుల్లో డీటీఎఫ్ ఎస్.ఐ బాలయ్య, హెడ్ కానిస్టేబుళ్లు చంద్రయ్య, ఎల్లయ్య, కానిస్టేబుళ్లు రాజు, నరేష్, రవి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కొంతాన్‌పల్లిలో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం

**సర్పంచ్ చింతల విజయ వెంకట్రాం రెడ్డి**



**శివ్వంపేట ప్రజాజ్యోతి ఫిబ్రవరి 28:** శివ్వంపేట మండలంలోని కొంతాన్‌పల్లి గ్రామంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి సహకారంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎమ్‌జీఎన్ఆర్ఈజీఎస్) నిధులతో గ్రామంలోని పలు వార్డుల్లో సిమెంట్ కాంక్రీట్ రోడ్ల నిర్మాణ పనులను ఘనంగా ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ చింతల విజయ వెంకట్రాం రెడ్డి కొబ్బరికాయ కొట్టి సీసీ రోడ్ల పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను తన సమస్యగా స్వీకరించి,కొంతాన్‌పల్లిని సమస్యల రహితంగా అభివృద్ధి చేయడం తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బొల్లారం కుమార్ ముదిరాజ్,వార్డు సభ్యులు ఉప్పల్ సంతోష్ ముదిరాజ్,గుండు అంజమ్మ వెంకటేష్,గొల్ల కవిత రమేష్,టేకులపల్లి రవీందర్ రెడ్డి,ముత్యాలు,శ్రీరాములు,లక్ష్మయ్య,యాదగిరి,వెంకటేష్,భూమలి ంగం,నరేష్ తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# సైన్స్‌అండ్ టెక్నాలజీలో విద్యార్థులు ముందుండాలి

**- మహబూబాబాద్ జిల్లా రీజినల్ కో ఆర్డినేటర్ పి.రత్నకుమారి**

**- ఘనంగా సైన్స్ డే వేడుకలు**



**మరిపెడ,ఫిబ్రవరి28(ప్రజా జ్యోతి) :** విద్యార్థులుసైన్స్, టెక్నాలజీపై ఆసక్తి చూపాలని,ఆధునిక కాలంలో సైన్స్‌పై అవగాహన పెంచుకొని పరిశోధ నల వైపు దృష్టి సారించాలని మహబూబాబాద్ జిల్లా రీజినల్ కో ఆర్డినేటర్ పి.రత్నకుమారి అన్నారు. తెలంగాణ ట్రైబల్ రెసిడెన్షియల్ బాలుర డిగ్రీ కళాశాల మరిపెడలోని వివిధ సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ కె ఉమారాణి అధ్యక్షతన శనివారం సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రత్యేక ప్రాజెక్ట్ లు, ప్రయోగాలు చేసి అలరించారు. కామర్స్ విద్యార్థులు సైతం టెక్నాలజీని ఉపయోగిస్తు డిజిటల్ సేవింగ్స్ చేసే విధానం లాంటి విషయాలు అద్భుతంగా వివరించారు. ఈ వేడుకకు పి.రత్నకుమారి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. పలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫిట్స్ ప్రదానం చేశారు. అదేవిధంగా కళాశాల ఆధ్వర్యంలో ఇటీవల అనేపురం గ్రామంలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం విజయవంతం చేసినఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.ప్రచేతన్ , ఎన్ఎస్ఎస్ సభ్యులు పి. యాకుబ్,స్వప్న కుమారి, దీపికలను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా సోషల్ వెల్ఫేర్ పాఠశాల ప్రిన్సిపాల్ దయాకర్ హాజరై విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ విజయశాంతి,ఐక్యూఏసికోఆర్డినేటర్డా. సరిత,అధ్యాపకఅధ్యాపకే తర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# సైన్స్‌తోనే నవసమాజ నిర్మాణం

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం**




**నర్సాపూర్ (ప్రజాజ్యోతి):** విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవడం ద్వారానే సమాజంలోని సమస్యలకు పరిష్కారాలు కనుగొనవచ్చని నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు పేర్కొన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె. హుస్సేన్ పర్యవేక్షణలో, అన్ని సైన్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఇన్‌చార్జ్ ప్రిన్సిపల్ సమీరా నజ్నీమ్ ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించారు. భౌతిక, రసాయన, జీవశాస్త్రాలతో పాటు గణితం, జనరల్ సైన్స్ అంశాలపై పలు దశల్లో ఈ క్విజ్ పోటీలు సాగాయి. ముఖ్యంగా 'ర్యాపిడ్ ఫైర్' రౌండ్‌లో విద్యార్థులు అత్యంత చురుకుగా పాల్గొని తమ ప్రతిభను చాటారు. **రామన్ స్ఫూర్తితో ముందుకు సాగాలి:**భారతదేశానికి సైన్స్ రంగంలో తొలి నోబెల్ బహుమతిని అందించిన సర్ సి.వి. రామన్ సేవలను ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. 'రామన్ ఎఫెక్ట్' ఆవిష్కరణ భారతీయ శాస్త్ర సాంకేతిక రంగానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిందని వివరించారు. విద్యార్థులు ఆయనను స్ఫూర్తిగా తీసుకుని పట్టుదలతో పరిశోధనల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ డి. ఆదెప్ప, డాక్టర్ రమేష్, ఎం.డి. ఖాజా ఆరిఫ్, డాక్టర్ రవికుమార్, వి. హేమంత్ కుమార్ చారి, మహేందర్ రెడ్డి, రాజు, ప్రభాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.




# కామ్రేడ్ మడిపెద్ది రామచంద్రుకు విప్లవ జోహార్లు

**-సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ**

**బయ్యారం,,ఫిబ్రవరి 28. ప్రజా జ్యోతి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ లక్ష్మీ నరసింహపురం గ్రామ కమిటీ సీనియర్ నాయకులు కామ్రేడ్ మడిపెద్ది రామచంద్రు గుండెపోటుతో శుక్రవారం రాత్రి మృతిచెందారు. కామ్రేడ్ రామచంద్రు మృతి పట్ల సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బయ్యారం మండల కమిటీ విచారాన్ని వ్యక్తం చేస్తూ కామ్రేడ్ రామచంద్రు భౌతిక కాయంపై సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా నాయకులు కామ్రేడ్స్ చింత వెంకన్న,గుజ్జు దేవేందర్,హలవతు లింగ్యా,రామచంద్రుల మురళి,మెంగు భగవాన్,గుండెబోయిన లింగమల్లు ఎర్ర జెండాను కప్పి విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని వ్యక్తం చేశారు. కామ్రేడ్ దొరన్న,ఎర్రమళ్ళ ఎర్రన్న నాయకత్వంలో పార్టీలో చేరి న్యూడెమోక్రసీ నిర్వహించే అనేక ప్రజా పోరాటాలలో ముఖ్యంగా పేదల ఇంటి స్థలాల కోసం,భూమిలేని అన్ని వర్గాల ప్రజలకు భూమిని సాధించిపెట్టే పోరాటంలో, వ్యవసాయ కూలీల రేట్ల పెంపుదల కోసం,తునికాకు రేటు పెంపుదల కోసం,అనేక రైతాంగ పోరాటాల్లో కామ్రేడ్ రామచంద్రు క్రియాశీలక పాత్రను పోషించారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్కే.మహమ్మద్,దేశెట్టి రవి,నారాల ఐలయ్య,మడి పెద్ది లింగమూర్తి,నరాల వెంకన్నపాల్గొన్నారు.